సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 20 మే 2024 పేజీలు 8

### వైభవంగా చెంచులక్ష్మీ సమేత శ్రీ జ్వాలా నరసింహ స్వామి

# వసంతిక పరిణయోత్సవం


స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనర సింహస్వామి సన్నిధిలో ఆదివారం శ్రీ చెంచులక్ష్మి సమేతశ్రీజ్వాల నరసింహ స్వామి వసంతిక పరిణయోత్సవం వైభవంగా జరిగింది.ఎగువ అహోబి లంలో వైశాఖమాస నరసింహ జయ ంతి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నా యి. అందులో భాగంగా ఆదివారం ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసిం హ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మ వార్లకు పంచామృతాభిషేకం నిర్వహించారు.

మిగతా 2లో

## ఉలిక్కిపడ్డ

# కర్నూలు


చెరువులో తేలియాడుతున్న మహిళ శవం


పరిశీలిస్తున్న పోలీసులు




చెరువు గట్టుపై పడిన మృతదేహాలు

- నగరవనం చెరువు వద్ద ముగ్గురు మహిళల శవాలు
- త్వరలో కేసు ఛేదిస్తాం..డిఐజి విజయరావు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**

నగర శివారులోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న నగరవనం చెరువు వద్ద ఆదివారం తెల్లవారు సరికి మూడు మహిళా శవాలు కనిపించాయి. దీంతో కర్నూలు నగరం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. చెరువులో రెండు శవాలు, చెరువు గట్టున ఒక శవం దర్శనమిచ్చాయి. స్థానిక పోలీసులు కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావు, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌కు సమాచారం అందించారు. హుటాహుటినా వారు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించారు. మృతిచెందిన మహిళలు ఎవరన్నది గుర్తించలేదని, త్వరలో గుర్తించి కేసు ఛేధిస్తామన్నారు. హత్య కాబడిన మహిళలను గుర్తిం చేందుకు ఎవరన్నది తెలుసుకొనేం దుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మహిళల ఫోటోలతో చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాలతో పాటు ఉమ్మడి జిల్లాలు మరియు తెలంగాణ రాష్ట్రంలో విచారణ జరిపిస్తున్నామని అన్నారు. ప్రస్తుతానికి హత్య, ఆత్మ హత్య అన్న కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. మూడు మృత దేహాన్ని కర్నూలు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో భారీ ఈదురు గాలులు, వర్షంతో ప్రజలు ఆనంద పడినా రైతన్న మాత్రం ఆందో ళనకు గురవుతున్నాడు. ఆదివారం సాయంకాలం భారీ ఈదురు గాలులతో పాటు వర్షం కురిసింది. ప్రకృతి చల్లబడటంతో ప్రజలు ఆనందించినా రైతన్న గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవల కాలంలో గత వారం రోజులుగా మహానంది మండలంలో రైతన్నను ప్రకృతి విళయతాండం చేస్తూ నష్టాల ఊబిలోకి నెట్టాయి. దాదాపు 1000 ఎకరాలు పైగా అరటి పంట, పదుల ఎకరాల్లో బొప్పాయి పంటను రైతులు నష్టపోయారు. ఆదివారం సాయంకాలం వీచిన ఈదురు గాలులకు కాస్తో కూస్తో మిగిలిన పంట సైతం నేలవాలుతుందని అరటి, బొప్పాయి రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే అరటి, బొప్పాయి రైతు మినహా మిగితా రైతులలో ఆనందం వెల్లివిరుస్తుంది. బోర్లలో సైతం నీటి దారలు పెరుగుతాయని పంటలు వేసేందుకు పొలాలను సిద్ధం చేసుకోవచ్చని కొందరు

మిగతా 2లో


ఆకాశంలో హరివిల్లు దృశ్యం

- హరివిల్లుతో ఆనందించిన ప్రజలు
- ఆందోళనలో రైతన్నలు

## మహానందిలో భారీ

# ఈదురు గాలులు, వర్షం


మహానందిలో కురుస్తున్న భారీ వర్షం

## రెండు విడతలుగా

# శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

- కౌంటింగ్ పై ఎన్నికల కమిషన్ సూచనలను క్షుణ్ణంగా చదవాలి
- జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఈ నెల 24, 31 వతేదీల్లో కౌంటింగ్ సిబ్బంది కి రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించా లి జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్ని కల అధికారి జి.సృజన రిట ర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని రాష్ట్రాల ఆర్‌వోలకు కౌంటింగ్‌కు సంబంధించిన డౌట్ క్లియ రింగ్ సెషన్స్ నిర్వహణలో భాగంగా

మిగతా 2లో

## అక్రమంగా ట్రాక్టర్లలో

# మట్టి రవాణా

- ప్రేమ చెరువులో నుండి అక్రమ మట్టి రవాణా
- కడమలకాల్వలో ట్రాక్టర్లలో యధేచ్చగా రవాణా
- నోరు మెదపని మైనర్ ఇరిగేషన్ అధికారులు,చలనం లేని రెవెన్యూ వ్యవస్థ
- చెరువుకి క్యూ కట్టిన ట్రాక్టర్లు

2లో


ప్రేమ చెరువులో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న దృశ్యం

# భద్రతా గదుల పరిశీలన

- పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ


స్ట్రాంగ్ రూంలు పరిశీలించిన అనంతరం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న కలెక్టర్, ఎస్పీలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నేతల భవితవ్యం భద్రపరిచిన ప్రాంతమైన ఆర్‌జీఎం, శాంతిరాం కళాశాలల వద్దకు లెక్కింపు ప్రక్రియ జరిగే వరకు ప్రతిరోజూ తనిఖీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘు వీర్‌రెడ్డిలు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం భద్రతా గదుల వద్దకు వెళ్లి తనిఖీ

మిగతా 2లో

సూర్య



## వైభవంగా చెంచులక్ష్మీ సమేత
# శ్రీ జ్వాలా నరసింహ స్వామి వసంతిక పరిణయోత్సవం

(మొదటి పేజి తరువాయి)



అనంతరం శ్రీ చెంచు లక్ష్మి సమేత శ్రీ జ్వాల నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ సమీపంలో ఉన్న కళ్యాణ మండపం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అక్కడ అర్చకులు నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం స్వామి అమ్మవార్లకు సాంప్రదాయం ప్రకారం కల్యాణోత్సవం చూడముచ్చటగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు తిలకిస్తుండగా జిలకర బెల్లం, కంకణ ధారణ, మాంగల్య ధారణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ముత్యాల తలంబ్రాలను స్వామి అమ్మవార్ల పాదాల చెంతన పోశారు. ఈ వసంతిక పరిణయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు

**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** బనగానపల్లి గ్రంథాలయ శాఖ నందు వేసవి శిక్షణ తరగతులు నిర్వహింపబడుతున్నవి. ఈ శిక్షణా తరగతులు మే 15 నుండి జూన్ 7వ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి 11:30 గంటల వరకు నిర్వహింపబడును. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరిచేలా తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపించి తద్వారా పిల్లలకు పఠణాశక్తిని పెంపొందించుకొని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుకొనుటకు తల్లిదండ్రులు సహకరించాలని గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ తెలియజేశారు. ఇక్కడ పిల్లలకు ఉచితంగా ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించుటకు ఉపాధ్యాయుడు అందుబాటులో ఉన్నారు. కావున తమ పిల్లలను ఇంగ్లీషులో ప్రావీణ్యతను పొందుటకు గ్రంథాలయానికి పంపేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. అలాగే తమ పిల్లలకు గ్రంథాలయంలో సభ్యత్వమును(50/-) ఇప్పించి పుస్తకములను ఇంటికి తీసుకెళ్లి చదువుకునేలా, శాశ్వత సభ్యత్వమును ఇప్పించగలరని గ్రంథాలయాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చిన్న చిన్న కథలు చెప్పించడం, చదివించడం మరియు మానసిక వికాసానికి క్యారమ్స్ చెస్ తదితర గేమ్స్ లను ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీరాములు మరియు బాలికల హై స్కూల్ ఉపాధ్యాయుడు శివరాం పాల్గొంటారు. మరియు తదితర వక్తలతో కూడా ఉపన్యాసాలు ద్వారా పిల్లలలో సృజనాత్మక శక్తిని పెంచేలా చర్యలు తీసుకొనబడునని గ్రంథాలయాధికారి తెలియజేశారు. కావున ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులందరూ కూడా తమ తమ పిల్లలను గ్రంథాలయానికి వచ్చేలా ప్రోత్సహించాలని గ్రంథాలయ అధికారి బషీర్ అహమ్మద్ తెలియజేశారు.


శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

# యాగంటిలో జాయింట్ కలెక్టర్ పూజలు

**బనగానపల్లె, రూరల్ మేజర్ న్యూస్ :**

శ్రీయాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పూజలను నిర్వహించారు. వారు ఆల యానికి చేరుకోగానే ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనం తరం శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


యాగంటి క్షేత్రంలో జాయింట్ కలెక్టర్ వారి కుటుంబ సభ్యులు

# రామతీర్థం గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



**బనగానపల్లె,రూరల్ మేజర్ న్యూస్ :** బనగానపల్లి మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో ఇటీవల అతిసారా లక్షణాలతో పలువురు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే అందులో భాగంగా గ్రామంలో శానిటైజేషన్ పనులు పూర్తి చేసి త్రాగడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు కొనసాగుతుంది గ్రామంలో పరిస్థితి సాధారణ స్థాయికి చేరుతుందని కొత్త కేసులు ఏవి నమోదు కాలేదని వైద్యశాఖ అధికారులు తెలిపారు గ్రామంలోని తాగునీటిని ల్యాబ్‌కు పంపించి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.




# మహానందిలో భారీ ఈదురు గాలులు, వర్షం

(మొదటి పేజి తరువాయి)

రైతులు ఆనందిస్తున్నారు. ఏదేమైనా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఆనందిస్తున్నారు.

**విరిసిన హరివిల్లు :** మహానంది గ్రామ సమీపంలో ఆదివారం సాయంకాలం హరివిల్లు కనువిందు చేసింది. భారీ ఈదురు గాలులు, వర్షాలకు ప్రారంభానికి ముందు ఆకాశంలో హరివిల్లు విరిసి ప్రజలకు కనువిందు చేసింది. భక్తులు, ప్రజలు ఈ హరివిల్లును తమ చరవాణిలలో చిత్రీకరించుకుంటూ ఆనందంగా తిలకించారు.

# అక్రమంగా ట్రాక్టర్లలో మట్టి రవాణా

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని కడమలకాల్వ గ్రామమలోని ప్రేమ చెరువులో మట్టిని అక్రమార్కులు యధేచ్ఛగా అక్రమంగా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా ఏకంగా చెరువులోనే జేసీబీ సహాయంతో గత నాలుగు రోజుల నుండి అక్రమంగా మట్టిని రవాణా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. దాదాపు పదికి పైగా ట్రాక్టర్ల సహాయంతో చెరువు మట్టిని తోడేస్తున్నారని గ్రామంలోని ప్రజలు వాపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జరుగుతున్న సమాచారం మైనర్ ఇరిగేషన్ అధికారులకు తెలిసిన చూసిచూడనట్లు వ్యవహరించడమే అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతుంది. చెరువుల మైనర్ ఇరిగేషన్ అధికారి ఏఈ వివరణ కోరగా చెరువులో ఎటువంటి అక్రమ మట్టి రవాణా చేయలేదని చెప్పడం విస్మయం కలిగించే అంశం. నాలుగు రోజులుగా మట్టి అక్రమ రవాణా జరుగుతున్న మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్లక్షు సమాధానాలతో అక్రమార్కులకు జతకడుతున్నారని గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ వ్యవస్థ కుడా నిర్లక్ష్యం నీడలో ఉండడంతో మట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతుంది. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టి నిర్లక్ష్యనీడలో ఉన్న మైనర్ ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భద్రతా గదుల పరిశీలన

(మొదటి పేజి తరువాయి)

చేసి సంతకాలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తలుపులకు వేసిన తాళాలను, తాళాలకు ఉన్న సీళ్ళను పరిశీలించారు. అన్ని రూంలు సీసీ కెమెరాలతో కనెక్ట్ చేయబడి వెబ్‌కాస్ట్ అవుతున్న దృశ్యాలను కమాండ్ కంట్రోల్ రూం నుంచి పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో సంతకాలు చేశారు. అనధికార వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోను అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## రెండు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రానికి చెందిన ఆర్‌వోలకు క్లియరింగ్ సెషన్స్ నిర్వహించారు. ఈ సెషన్స్‌లో జిల్లాకు చెందిన కలెక్టర్‌తోపాటు ఆర్‌వోలు, ఏఆర్‌వోలు పాల్గొన్నారు. సెషన్స్ అనంతరం కలెక్టర్ ఆర్‌వోలు, ఏఆర్‌వోలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డౌట్ క్లియరింగ్ సెషన్స్‌లో నిర్దేశించిన విధంగా 17సి, పీవో డైరీ, 17ఏ తదితర డాక్యుమెంట్లు అన్ని సిద్ధంగా ఉంచుకో వాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికను ఎక్సెల్ షీట్‌తో తనకు పంపాలని ఆదేశించారు. అదే విధంగా ఆర్‌వో స్థాయిలో కూడా తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, టేబులేషన్ విధులు నిర్వహించే సిబ్బందితో డౌట్ క్లియరింగ్ సెషన్స్ నిర్వహించుకోవాలన్నారు. వర్షాలు వస్తున్నందనున స్ట్రాంగ్‌రూమ్‌ల లోపలికి నీరు పోకుండా వాటర్ ప్రూఫింగ్ చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌వోలు నారపురెడ్డి మౌర్య, భార్గవతేజ, శివ్‌నారా యణశర్మ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి..



**కర్నూలు,క్రైం మేజర్ న్యూస్ :** కర్నూలు పట్టణ సమీపంలోని గార్గేయపురం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మీతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు .. కర్నూల్ సమీపంలోని గార్గేయపురం బ్రిడ్జి వద్ద ఏపీ22ఎల్ఏ1227 అనే ద్విచక్ర వాహనం పై నందికొట్కూరుకు వెళ్లి కర్నూలుకు తిరిగి వస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు కర్నూల్ పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు బుధవారం పేటకు చెందిన అల్తాఫ్గా గుర్తించారని సమాచారం. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో కర్నూల్ తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గ్రామోత్సవం

**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** భక్తులనామస్మరణలతో నేల మఠం శ్రీవీరప్పయ్య స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 331 ఆరాధన మహోత్సవం పురస్కరించుకొని రెండవ రోజు స్వామివారి గ్రామోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ మఠం శ్రీనివాసాచార్య స్వామి తొలిపూజ చేశారు. అనంతరం గుమ్మడికాయ కొట్టి రథాన్ని ప్రారంభించారు. భక్త జనం మధ్య కనుల పండువగా సాగింది. భక్తులు తరలివచ్చి గ్రామోత్సవం పాల్గొని భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తజన సందోహం మధ్య నేలమఠం శ్రీ వీరప్పయ్య స్వామి గ్రామోత్సవం జరిగింది.



# ఆలయాలలో పనులను పరిశీలించిన సాంకేతిక కమిటీ



మహానంది క్షేత్రంలో కమిటీతో ఆలయ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని హిందూ దేవాలయాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలించింది. ఇందులో భాగంగా ఆదివారం వారు మహానంది క్షేత్రాన్ని సందర్శించారు. ముందుగా ఆలయంలో వెలిసిన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి దుశ్శాలువాలతో సత్కరించగా వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ నిపుణుల బృందం సభ్యులుగా హెడ్ డ్రాఫ్ట్స్ మెన్ రవి, ఈఈ గంగయ్య నాయుడు, ఏఎస్ఈ ఉమాచౌదరి, పర్యవేక్షకులు జ్యోతి, ఎస్ఎస్ఈ సతీష్, డిఈ శ్రీనివాస్ ప్రసాద్‌లు పాల్గొని మహానంది క్షేత్రంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ జోన్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్నామని దాదాపు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. పనులకు సంబంధించిన రికార్డులను, పనులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఖాళీ బాటిళ్ళలో పెట్రోలు వేయరాదు : సిఐ



టౌన్ సిఐ కె. లక్ష్మినారాయణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణ, పరిసర ప్రాంతాల్లోని పెట్రోలు బంకు యజమానులు, పెట్రోలు బంకులో పనిచేసే వారు ఖాళీ బాటిళ్ళలో పెట్రోలు, డీజిల్ వేయరాదని, వాహనాల్లో మాత్రమే వేయాలని పట్టణ సిఐ కె. లక్ష్మినారాయణ సూచించారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఎన్నికల లెక్కింపును దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పెట్రోలు బంకుల యజమానుల బంకులో పనిచేసే పనివారికి ఈ విషయంపై నిఖచ్చిగా చెప్పి బాటిళ్లలో కాకుండా కేవలం వాహనాలల్లో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహన దారులు కాని, ఇతరులు కాని ఖాళీ బాటిళ్లు తెచ్చి పెట్రోలు, డీజిల్ నింపమని అడిగితే వేయరాదని అన్నారు. కేవలం వాహనాల్లో మాత్రమే పెట్రోలు, డీజిల్ నింపాలని సూచించారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు నిబంధనలను ఉల్లంఘిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పెట్రోల్ బంకు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్ని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సహకరించి శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులక సహకరించాలని కోరారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి




మాట్లాడుతున్న రఫీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆదివారం ఏపీటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని అన్నారు. విద్యా శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. నారాయణ, చైతన్య విద్యా సంస్థలు అనుమతులు లేకున్నా ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేశారని అన్నారు. విద్యా శాఖ అధికారులు ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు. అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాహిద్, వినోద్, హరికృష్ణ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శప్రాయుడు




మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** దేశానికి, రాష్ట్రానికి పుచ్చలపల్లి సుందరయ్య లాంటి గొప్ప ఆదర్శ నాయకుడు కావాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్ల నరసింహ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి పుచ్చలపల్లి సుందరయ్య విధానాల ఆవశ్యకత పెరిగిందన్నారు. 1951 నాటికి తెలుగు ప్రజలు నాలుగు ముక్కలై ఉన్నారని ఒక పెద్ద భాగం మద్రాస్‌లో, మరో భాగం నైజాం తెలంగాణాలో, మరికొన్ని చిన్న భాగాలు మహారాష్ట్ర, మైసూర్, ఒరిస్సాలో ఉండేవని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఒకే భాష మాట్లాడే ప్రజలందరూ ఒక రాష్ట్రంగా ఉంటే బాగుంటుందని ఇచ్చిన నినాదం దేశ వ్యాప్తంగా వ్యాపించి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దారితీసిందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య రాసిన విశాలాంధ్ర ప్రజారాజ్యం గ్రంథం తెలుగు ప్రజల హృదయ స్పందనగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా నుంచి ఎక్కువ మంది ఎంపీలుగా కమ్యునిస్టు తరపున ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రంలోని యువత పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ, సుబ్బారావు, జైలాన్, సాయికృష్ణ, హరి, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.




## మిద్దె మీద నుండి పడి వ్యక్తి మృతి



మృతి చెందిన అరికెర పాండురంగ.

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండల పరిధిలోని అరికెర గ్రామానికి చెందిన కుప్పగల్లు పాండురంగ(27)మిద్దె మెవెద నుండి పడి మృతి చెందాడు.వివరాల్లోకి వెలితే అరికెర గ్రామానికి చెందిన కుప్పగల్లు పాండురంగ మద్యం సేవించి ఇంట్లో భార్య,కుటుంబ సభ్యులు తో గొడవపడి మిద్దె మీద పడుకున్నాడు.రాత్రి సమయంలో కిందికి దిగి రావడానికి ప్రయత్నించిన పాండురంగ మద్యం మత్తులో మిద్దెమీద నుండి పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు.ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం

### రూ, లక్ష పదివేల విలువ



**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** వివిధ కేసుల్లో అక్రమమద్యాన్ని పట్టుకున్న పోలీసులు ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో రూ లక్ష పదివేలు విలువచేసే కర్ణాటక టెట్రా ప్యాకెట్లను డీఎస్పీ సీతారామయ్య సమక్షంలో ధ్వంసం చేశారు.. నందవరం మండలం ఎస్సై తిమ్మయ్య పోలీస్ సిబ్బంది డి.ఎస్.పి కార్యాలయం చేరుకుని ఐదు కేసుల్లో లభ్యమైన 23 టెట్రా ప్యాకెట్ బాక్సను పోలీసు వాహనం కింద వేసి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి సీతారామయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అంతర్రాష్ట్ర మద్యం వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తుంగభద్రా నది తీరంలో ఇటు కర్ణాటక అటు తెలంగాణ రాష్ట్రాల నుండి అంతర్రాష్ట్ర మద్యం వచ్చి చేరుతున్న సందర్భంగా గట్టి ని గాని ఏర్పాటు చేశామన్నారు. ఎంతటి వారి పైన కేసులు నమోదు చేస్తామని ఇక అక్రమ మద్య వ్యాపారం సాధించుకోవాలని సూచించారు.

## విచ్చలవిడిగా బెల్టు షాపులు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవలకుంట్లలోని పలుచోట్ల విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపుల నిర్వాహకులు మందును విక్రయిస్తుండడంతో వేళ కాని వేళలో కూడా మందుబాబులకు మందు విక్రయిస్తూ రెండు చేతులా దోచుకుంటున్నారు. క్వోర్టర్ బాటిల్ అదనంగా యాభై రూపాయల నుండి డెబ్బై రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కోవెలకుంట్లలో కూతవేటు దూరంలో స్థానిక ఎక్సైజ్‌శాఖ ఉన్నప్పటికి తూతూమంత్రంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప బెల్టు షాపుల నిర్వహణపై చర్యలు తీసుకోకపోవడంతో కోవెలకుంట్లతో పాటు గ్రామాలలో కూడా బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. వీటి నిర్మూలనకు చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

### – నంద్యాల రూరల్ సీఐ శివకుమార్‌రెడ్డి



గ్రామస్థులకు సూచనలు చేస్తున్న సీఐ శివకుమార్‌రెడ్డి

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన సాధరణ ఎన్నికల్లో భాగంగా జూన్ 4వ తేదిన వెలువడే ఎన్నికల ఫలితాల పట్ల మండల ప్రజలు అల్లర్లు సృష్టించ కుండా ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని నంద్యాల రూరల్ సీఐ శివకుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో బండిఆత్మకూరు, మహానంది, గోస్పాడు ఎస్ఐలతో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ జూన్ 4వ తేది విడుదల అయ్యే ఫలితాల పట్ల రాజకీయ నాయకులు కాని, ప్రజలు కాని గొడవలు, విధ్వంసాలు, అల్లర్లు చేయకూడదని సూచించారు. రాజకీయనాయకులు ఊరేగింపులు చేయకూడదని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, గ్రామాలలో విధ్వేషాలు రెచ్చగొట్టిన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో ఉన్న రౌడీలకు, సస్పేట్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

### ప్రారంభానికి నోచుకోని

# అంగన్‌వాడి భవనం

### – పట్టించుకోని అధికారులు


ప్రారంభానికి నోచుకోని అంగన్‌వాడి భవనం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో అంగన్‌వాడి నూతన భవన నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆ గ్రామస్తులు వాపోయారు. అంగన్‌వాడి కేంద్రం ఇప్పటి వరకు అద్దె భవనంలో కొనసాగుతుంది. ఆ గ్రామంలో దాదాపు 40మంది పిల్లలు ఉన్నారు. అద్దెభవనంలో సౌకర్యాలు లేకపోవడం వలన పిల్లలు ఇబ్బందులు ఏదుర్కొంటున్నట్లు పిల్లల తల్లిదండ్రులు ఆరోపించారు. రూ.12లక్షలతో అంగన్‌వాడి భవనం నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా, ప్రారంభానికి నోచుకోకపోవడంతో ముళ్లకంపలు పెరిగి చెత్తచెదారంతో పేరుకుపోయాయి. అంగన్‌వాడి కేంద్రం పూర్తయినా అధికారులు పట్టించుకోవడానికి కారణాలేమని ఆగ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తయిన అంగన్‌వాడి కేంద్రాన్ని పునః ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



### మద్దిలేటిస్వామి సన్నిధిలో

## జిల్లా జాయింట్ కలెక్టర్

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవక్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి, లక్ష్మీదేవి అమ్మవార్లను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారి రాకకు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు, చైర్మన్ బి. సీత రామచంద్రుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేదపండితులు ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను శ్రీస్వామి అమ్మవారి చిత్రపటాలను అందచేశారు.అనంతరం ఆలయం యొక్క విశిష్టతను వారికి తెలిపారు.

## యువతతోనే దేశ భవిష్యత్తు



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** యువతతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ఎస్ అకాడమీలో విద్యా ర్థులకు గ్రూప్–2పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జి.పుల్లయ్య మాట్లాడుతూ యువత ఓ శక్తిగా మారి దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఆర్ఎస్ అకాడమీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ అకాడమీ కరస్పాండెంట్ రమేష్‌బాబు, ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్రిస్వామి, రాష్ట్ర ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ మహేష్, చరణ్, జితేంద్ర, ఆనంద్ పాల్గొన్నారు.

### దేవరగట్టులో మాళమల్లేశ్వరస్వామికి

## విశేషంగా పూజలు


మల్లేశ్వరస్వామికి పూజలు చేస్తున్న ఆర్చకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు విశేషంగా పూజలు చేశారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చాన, మహామంగళారతి పూజలు చేశారు.మాళమ్మ దేవికి కుంకుమ,బండారు అర్చన పూజలు చేశారు.భక్తులు మండలం నుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి వచ్చారు.స్వామి వారికి అమ్మ వారికి ప్రత్యేకంగా పజలు చేయించారు.ధైవదర్శనం చేసుకున్నారు.మోక్కుబడులు తీర్చుకున్నారు.వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డి.భూపతిరావు అన్నారు. నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీ సుందరయ్య పార్కులో తైక్వాండో కోచ్ షబ్బీర్‌హుసేన్ ఆధ్వర్యంలో8 ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించారు. అనంతరం పానుగంటి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో భూపతిరావు మాట్లాడారు. వేసవి తీవ్రత, ఎన్నికల వల్ల ప్రతి ఏడాది నిర్వహించే కోచింగ్ క్యాంపులను ఆలస్యంగా ప్రారంభిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జి.సృజన, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ సహకారంతో నిర్వహిస్తున్న క్యాంపులను విద్యార్థులు వినియోగించు కోవాలన్నారు. క్రీడలు మానసిక, శారీరక ధృఢత్వంతోపాటు చదువులోనూ మంచి ఫలితాఉల సాధించేందుకు తోడ్పడతా యన్నారు. టి.నరసింహా మాట్లాడుతూ ప్రస్తుత పోటీని తట్టుకోవ డానికి మంచి మార్కులు రావాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడి చేస్తున్నారని, ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ క్రీడా సాధన చేయాలన్నారు. సమ్మర్ క్యాంపులో శిక్షణ తీసుకోవాల్సిన వారు 630255345 నెంబరును సంప్రదించాలన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం సభ్యులు రంగస్వామి మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో 8, 9, 10, ఇంటర్ మొదటి విద్యార్థులకు ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సుందరయ్య ఆశయాలను కొనసాగించాలి

### – సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్



మాట్లాడుతున్న ఎం.ఎ.గఫూర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించడానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని సీపీం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. ఆదివారం నగరంలోని సునిజిత్ భవనంలో సీపీఎం ఓల్డ్‌సిటీ కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన సుందరయ్య 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు అన్నారు. కుల వ్యవస్థను నిరసించిన వ్యక్తి అన్నారు. బాల్యం నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, నగర నాయకులు విజయ్, షరీఫ్, రామక్రిష్ణ, అబ్దుల్లా, రాజగోపాల్ పాల్గొన్నారు.

## తమ్ముళ్లు ఊహల పల్లకి మోస్తున్నారు

### చేనేత ఓట్లు టీడీపీకి రాలేదు

### ఎర్రకోట మద్దతు ఎలా ఇస్తారు

### బీవీ గెలుపు ముచ్చట్లపై కోనేరు హితవు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** 2024ఎన్నికలు ముగిసాయి.. ఎమ్మిగనూరులో టీడీపీ గెలుపు పై తమ్ముళ్లు ఊహల పల్లకి ఎక్కేస్తున్నారు.. చేనేతల ఓట్లు.. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఇలాకాలో టీడీపీ కి ఓట్లు పడ్డాయని.. అయన మద్దతుగా నిలిచారని అనుకోవడం పొరపాటు అని టీడీపీ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఓ ప్రకటనలో హితవు పలికారు. ఎన్నో ఏళ్లకు చేనేతలకు అవకాశం వచ్చింది అని ఎక్కడో వున్న ఉద్యోగులు కూడా ఎన్నిక రోజు ఎమ్మిగనూరు వచ్చి ఓటు వెయ్యడం జరిగింది అంటే దాని అర్థం తెలుసుకోవాలనన్నారు. ఎర్రకోట ఇలాకాలో ఎవరు టీడీపీ కి మద్దతు ఇచ్చినా అక్కడ ఎవరి ఆటలు సాగవని తెలుసుకోవాలన్నారు. ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి గురించి తెలియని వారు మాత్రమే టీడీపీ గెలుపుకు సహకరించారు అనడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఏదైనా ఓట్లు బీవీ గెలవడానికి ఉపయోగపడాలి అంటే చంద్రబాబు ను చూసి వేసుంటారు కానీ జాయినాగేశ్వర రెడ్డి ని చూసి కానీ.. ఇతరుల మద్దతు చూసి ఓట్లు వెయ్యరన్నారు. జూన్ 4వతేది ఎన్నికల ఫలితాల వరకు బీవీ గెలుపు పై తమ్ముళ్లు చేస్తున్న ముచ్చట్లు దేనికి పనికి రావు అనేది గుర్తుంచుకోవాలి అన్నారు.


నీలం సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

## ఘనంగా నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్వతంత్ర సమరయోధుడు, మాజీ రాష్ట్రపతి, ఉమ్మడి ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 111వ జయంతి వేడుకలను డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు డిపి మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో నీలం సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలీ మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించారని అన్నారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు లోను కాకుండా ప్రజల మన్ననలు పొందిన రాయలసీమ ఆణిముత్యం సంజీవరెడ్డి అన్నారు. ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, నబీరసూల్, ముస్తఫ్ఫా, తదితరులు పాల్గొన్నారు.

## 24న ఆలయ భూములకు వేలం పాట

**చాగలమర్రి, మేజర్ న్యూస్:** చాగలమర్రి పట్టణంలోని రామలింగేశ్వర, లక్ష్మీ చెన్నకేశవ ఆలయాలకు సంబంధించిన భూములకు ఈనెల 24న కౌలుకు ఇచ్చుటకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవదాయశాఖ ఈవో సాయి జయచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చెన్నకేశవ ఆలయంలో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 34.66 ఎక రాల భూములకు, లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించిన 15.51 ఎకరాల భూములను కౌలుకు ఇవ్వడానికి వేలం పాటలు నిర్వహి స్తున్నామని అన్నారు. పాటదారులు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. 2024 నుంచి 2027 వరకు కౌలు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు.

## 25న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో వెళ్ళాలలో వెలసిన చెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 25న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ జగదీశ్వర్రెడ్డి తెలిపారు. దాతల సహకారంతో బండలాగుడు పోటీలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి రూ.1.10 లక్షలు, రెండో బహుమతి రూ.75 వేలు, మూడో బహుమతి రూ.50 వేలు, నాల్గవ బహుమతి రూ.30 వేలు, ఐదో బహుమతి రూ.20 వేలు, ఆరో బహుమతి రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతులు అందజేయబడతాయని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న వైసీపీ నాయకులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో బోయ రామకృష్ణ కుమారుడు బోయ కుమారస్వామి మృతి చెందాడు. వైసీపీ నాయకులు నూనెపల్లె ఎల్లారెడ్డి మృతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయంను శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు అందించారు. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువసేన ఎల్లప్పుడు బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఎల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూనెపల్లె నాగిరెడ్డి, నూనెపల్లె దర్గాయ్య, తెలుగు సాంబ, అంజి, రమేష్, దర్గాయ్య, శ్రీను, బాలు, వడ్డె శంకర్, తెలుగు శ్రీను, వడ్డె నాగశేషులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడిపించిన

## మహానుభావుడు సుందరయ్య

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉధ్యమాన్ని నడిపించిన మహానుభావుడు పుచ్చలపల్లె సుందరయ్య అని సీపీఎం నాయకులు మాణిక్యప్ప పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లె సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ, పీడిత ప్రజల ఆశాజ్యోతి, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మార్క్‌లిస్టు అగ్రశ్రేణి నాయకులు సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు రామాంజనేయులు, మసాల రవి, మహేష్, కైరుప్పుల కాశన్న, ఆటో యూనియన్ నాయకులు బలరాం,సతీష్, పులి, తదితరులు పాల్గొన్నారు.

### ఆళ్లగడ్డ టిడ్కో గృహ సముదాయంలో

## పోలీసుల సోదాలు

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్.పి రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున పట్టణ శివారులోని టిడ్కో గృహ సముదాయంలో డి.ఎస్.పి షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. 5 మంది సీఐ లు, 6 మంది



ఎస్సైలు, 40 మంది ఆర్లగడ్డ సబ్ డివిజనల్ పోలీసు సిబ్బంది మరియు 30 మంది స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించి టిడ్కో ఇండ్లలో ఉన్న వారి వివరాలు సేకరించి, సదరు



ఇండ్ల యందు కొత్తవారు ఎవరైనా ఉన్నారా అని సమాచారం సేకరించి , కాలనీలో ఉన్న వాహనాలను వాటి రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి కాలనీలో ప్రజల చేత మీటింగ్ ఏర్పాటు చేసి కాలనీలోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం అందజేయాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయుచున్నట్లు సమాచారం ఉంటే వెంటనే 100 కు డయల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. అలానే త్వరలోనే కాలనీ నందు పోలీస్ పికెట్టు ఏర్పాటు చేస్తామని కాలనీ ప్రజలకు డి.ఎస్.పి హామీ ఇచ్చారు. ఈ కార్డెన్ సెర్చ్ తెల్లవారుజామున 5 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ రమేష్ బాబు , రూరల్ సీఐ హనుమంత నాయక్ , సిరివెళ్ల సిఐ చంద్రబాబు , జయ చంద్ర , టౌన్ ఎస్సైలు నగినా, వెంకటరెడ్డి మరియు రూరల్ ఎస్ఐ నరసింహులు, ఉయ్యాలవాడ ఎస్సై రామాంజనేయరెడ్డి, సిరివెళ్ల ఎస్ఐ సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### పట్టణంలో కవాతు నిర్వహించిన

## స్పెషల్ పార్టీ పోలీసులు




కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆర్లగడ్డ డిఎస్పి షర్ఫుదిన్ పర్యవేక్షణ లో ఆర్లగడ్డ టౌన్ సీఐ రమేష్ బాబు మరియు రూరల్ సీఐ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో సాయంత్రం ఆళ్లగడ్డ టౌన్ SI వెంకటరెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఆర్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మెయిన్ బజారు , పాత బస్టాండు, టిబి రోడ్డు నుండి నాలుగు రోడ్ల కూడలి, ఆర్టీసీ బస్టాండ్ వరకు కవాతు నిర్వహించారు.

### రిటైర్డ్ టీచర్ ఫిర్యాదుపై

## విచారణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కె.వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు తన పెన్షన్ బెన్ఫిట్స్, జీతాల అరియర్స్ అందకపోవడం పై రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. నేడు దేవనకొండ ఎంఆర్సీ భవనంలో విద్యా శాఖ అధికారులు విచారణ చేపడుతున్నట్లు బహుజన టీచర్ ఫెడరేషన్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్‌కుమార్ తెలిపారు.


మాట్లాడుతున్న సతీష్‌కుమార్

రిటైర్డ్ టీచర్ శంకర్‌రెడ్డి ఫిర్యాదు పై విచారణ జరుగనున్నట్లు తెలిపారు.

## వైసీపీదే విజయం : గంగుల

**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానాన్ని వైఎస్సార్సిపి అభ్యర్థి గంగుల విజేంద్రారెడ్డి భారీ మెజారీటితో గెలుపొందుతున్నాడని, అలాగే రాష్ట్రంలో జూన్ 9వ తేదిన వైఎస్ జగన్మోహన్రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం చాగలమర్రిలోని కెజిఎన్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జి. గణేష్రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 13వ తేదిన జరిగిన ఎన్నికలలో ప్రజలు అధిక శాతం వైఎస్సార్సిపి వైపు నిలబడి ఓట్లు వేసి ఆదరించారన్నారు. రాష్ట్రంలో మరోక్కసారి వైఎస్సార్సిపి సునామి సృష్టించబోతున్నదని అన్నారు. దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోని అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నించిన చంద్రబాబునాయుడుకు, టిడిపికి ఈ ఎన్నికలలో ప్రజలు ఓట్లతో బుద్ధి చెపపబోతున్నారన్నారు . ఓటమి భయంతో టిడిపి రాష్ట్రంలో మారణహోమాన్ని సృష్టిస్తున్నదని దానికి ఉదాహరణ పల్నాడులో జరుగుతున్న హింసాకాండ అన్నారు. ఏది


మాట్లాడుతున్న గంగుల

ఏమైనా రాష్ట్ర ప్రజలు మరోక్కసారి జగనన్నకే పట్టం కట్టనున్నారన్నారు. వ్యవస్థలను మ్యానేజ్ చేసే అలవాటున్న చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు కొంతమంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదిలి చేయించి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవదళ్ కార్యదర్శి వెంకటరమణ, మండల కో-ఆప్షన్ సభ్యుడు జి.ఇబ్రహీం, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఎంపీటీసి సభ్యుడు పత్తినారాయణ, సర్పంచ్ గోవిందయ్య, మైనారిటీ నాయకుడు ముల్లా ఖాజాహుసెన్, పగిడాల బాబు, శ్రీనివాసులు గౌడ్, చక్రపాణి గౌడ్, సంజీవరాయుడు, రమణారెడ్డి, రహీమాన్,తబ్బిబ్బు బాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం | 20 మే 2024

శిథిలావస్థకు చేరిన ఇంగళదహల్

# బీసీ సంక్షేమ బాలుర వసతి హాస్టల్



నిర్మించి 42 ఏళ్ళు అయినా మరమ్మత్తుకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్న హాస్టల్ ఇదే

- ★ పైకప్పు పెచ్చులూడి పడుతున్న పట్టించుకోని అధికారులు
- ★ హాస్టల్‌ను నిర్మించి 42 ఏళ్ళు అయినా మరమ్మత్తుకు నోచుకోలేదు
- ★ హాస్టల్ నిర్వహణలో విద్యార్థులకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు..
- ★ 2024-25 విద్యా సంవత్సరానికి హాస్టల్‌లో కొత్త విద్యార్థులకు ప్రవేశం లేదన్న వార్డెన్ శివుడు

**హొళగుంద, మేజర్‌న్యూస్:** హొళగుంద మండలంలోని ఇంగళదహల్ గ్రామంలో బీసీ సంక్షేమ బాలుర వసతి హాస్టల్ శిథిలావస్థకు చేరుకుంది. 1982వ సంవత్సరంలో ఆ గ్రామంలో హాస్టల్‌ను నిర్మించారు. అంటే హాస్టల్‌ను నిర్మించి దాదపు 42 ఏళ్ళు అయింది. హాస్టల్‌లో గదులు వర్షానికి కారుతున్నాయి. పై కప్పు పెచ్చులూడి పడుతుంది. హాస్టల్ దుస్థితి గురించి మార్చి నెలలో హాస్టల్ వార్డెన్ శివుడు ఉన్నాతాధికారులకు నివేదికను అందించారు. ఆమేరకు ఇటీవల ఏపిడబ్ల్యూఐడిసి ఇంజనీయర్ల అధికారులు తనిఖీ చేసి స్థితిగతులను చూశారు. అయినప్పటికి హాస్టల్ తెరిచి వీలు ఆయితే కొత్త వారిని తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. హాస్టల్‌లో ఇప్పటికే 160 మందిపైగ విద్యార్థులు ఉన్నారు. హాస్టల్ దుస్థితిని చూసి 2024-25 విద్యా సంవత్సరానికి హాస్టల్‌లో కొత్త విద్యార్థులకు ప్రవేశం లేదని వార్డెన్ శివుడు చెప్పారు. జూన్ 12వ తేది నుండి పాఠశాలలు తెరుచుకోనున్నాయి. విద్యార్థులైతే హాస్టల్‌కు వస్తారు. హాస్టల్ నిర్వహణంలో ఉన్నప్పుడు ఈ వర్షా కాలంలో గదులో ఉన్న సమయంలో విద్యార్థులపై పెచ్చులూడి పడి ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు హాస్టల్‌పై మంచి పేరు ఉంది. ఈ హాస్టల్‌లో ఉండి చదువుకున్న విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఎదిగారు. హాస్టల్‌లో జరగరాని ప్రమాదాలు జరగక ముందే అధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరుకున్న ఇంగళదహల్ హాస్టల్‌ను వెంటనే మరమ్మత్తులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.



నివాళులర్పిస్తున్న దృశ్యం

రాయలసీమ రాజకీయ ఆణిముత్యం

# నీలం సంజీవరెడ్డి

**కర్నూలుక్రైమ్, మేజర్‌న్యూస్:** రాయలసీమ రాజకీయ ఆణిముత్యం నీలం సంజీవరెడ్డి అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు అన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నీలం సంజీవరెడ్డి 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతమైన అనంతపురంలో పుట్టిన నీలం సంజీవరెడ్డి భారత 6వ రాష్ట్రపతిగా, ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా సేవలు అందించారన్నారు. ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేని వ్యక్తి అన్నారు. నిస్వార్థంగా సేవలు అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, పీజీ నరసింహులుయాదవ్, అనంతరత్నం, సయ్యద్‌నవీద్, సత్యనారాయణగుప్త, లాజరస్, వెంకటరాముడు, కోసిగి జిలానీ, షేక్‌ఖాద్రిపాష, షేక్‌ఖాజాహుసేన్, షేక్‌మాలిక్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# మహానందిలో భక్తుల రద్దీ



ఉచిత ప్రసాద వితరణ దృశ్యం



మహానంది క్షేత్రంలో స్వామి వార్ల దర్శనానికై క్యూలైన్‌లో ఉన్న భక్తులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ నిర్విరామంగా కొనసాగుతుంది. ఆదివారం వేలాది మంది భక్తులు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. పాఠశాలలకు సెలవు దినాలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాలు కావడంతో రాష్ట్ర, రాష్ట్రేతరాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయంలోని పుష్కరిణిలలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వర సమేత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అలాగే భక్తులకు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఉచిత ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆర్కిటెక్చర్ ఫలితాల్లో

# ఎస్.ఆర్ కళాశాల ప్రభంజనం




విజయ సంకేతం చూపిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఎన్‌టీఏ విడుదల చేసిన ఆర్కిటెక్చర్ 2024 ఫలితాల్లో కర్నూల్ ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఆ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి టి.రఘువీర్ తెలిపారు. బిఆర్చ్, బిప్లానింగ్ 2024 ఫలితాల్లో వివిధ కేటగిరిలలో జాతీ స్థాయిలో ఎ.ప్రశాంత్‌రెడ్డి ఆలిండియాలో 12 వర్యాంకు, యస్.ప్రణీత్‌సాగర్ 306వ ర్యాంకు, కె.పృధ్వీకుమార్‌రెడ్డి 1944ర్యాంకు, అదే విదంగా బిప్లానింగ్‌లో కె.ప్రశాంత్‌రెడ్డి ఆలిండియాలో 11వర్యాంకు, అభిలాష్ 1018ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం విద్యార్థులను అభినందించారు. ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు మునుపెన్నడూ లేని విధంగా జాతీయ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ విద్యార్థులను అభినందించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జూపాడుబంగ్లా మండలంలోని గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జూపాడుబంగ్లా ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ప్రజలు ఎక్కడా గుంపులుగా ఉండకూడదని తెలిపారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు పెట్రోల్‌ను బాటిళ్లలో ఇవ్వకూడదని, అలాగే గ్రామాల్లో పెట్రోల్‌ను బాటిళ్లలో విక్రయించకూడదని తెలిపారు. డిజె వాహనాలు, బాణాసంచా విక్రయించేందుకు, కాల్చేందుకు అనుమతులు లేవని అన్నారు. ఎన్నికల లెక్కింపు రోజున కౌంటింగ్ సెంటర్ వద్దకు వెళ్లకూడదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నాణ్యతకు తిలోదకాలు

- మామూళ్ల మత్తులో అధికారులు
- మూన్నాళ్ల ముచ్చటగా బిటి రోడ్లు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అనుసంధానం చేస్తూ ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి బిటి రోడ్లను నిర్మించడం జరుగుతుంది. అయితే అధికారులు మామూళ్ల కారణంగా సంబంధిత కాంట్రాక్టర్లు, నాణ్యతకు నామాలు పెడుతూ ఇష్టారాజ్యంగా రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారులు పర్యవేక్షణ చేస్తారు, పరిశీలిస్తారు. అయితే మామూళ్లు తీసుకోకపోతే నాణ్యత ఎందుకు లోపిస్తుంది? అన్న ప్రశ్నలు ప్రజల్లో ఎక్కువగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్లితే బండిఆత్మకూరు మండలంలోని పార్నపల్లె గ్రామం నుంచి కాకనూరు గ్రామం మీదుగా యర్రగుంట్ల గ్రామం వరకు లక్షలాది రూపాయలు వెచ్చించి బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఈ బిటి రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. 12 నెలలు కాకముందే రోడ్డుకు ఇరువైపులా పగుళ్లు వచ్చాయి. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ బిల్లుల కోసం రోడ్డుకు ఇరువైపులా బిటి రోడ్డు పగుళ్లు ఇచ్చిన చోట త్రవ్వి మరమ్మత్తులు చేపట్టడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



యర్రగుంట్ల గ్రామ సమీపంలో బిటి రోడ్డుకు ఇరువైపులా త్రవ్విన దృశ్యం



రోడ్డును త్రవ్విన దృశ్యం